# ఇండియన్ ఎకానమీ

## మహిళా సాధికారత

✪ సమాజంలో మహిళలకు వ్యక్తిగత, ఆర్థిక, రాజకీయ, సామాజిక, సాంఘిక అంశాల్లో ఇతరులపై ఆధారపడకుండా స్వయం నిర్ణయం తీసుకునే అధికారం/అవకాశం ఉండటాన్ని 'మహిళా సాధికారత' అంటారు.

✪ మహిళా సాధికారత పెంపునకు కేంద్ర, రాష్ట్రాలు అనేక చర్యలు తీసుకుంటున్నాయి. వివిధ పథకాలు అమలు చేస్తున్నాయి. మహిళా సాధికారత లేమికి ప్రధాన కారణం పితృస్వామ్య వ్యవస్థ.

### జాతీయ మహిళా సాధికారతా విధానం - 2016

✪ రాజ్యాంగం స్త్రీ, పురుష సమానత్వ సాధనకు అనేక ఏర్పాట్లు చేసింది. మహిళా సాధికారతా విధానాన్ని మొదట 2001లో ప్రవేశపెట్టింది.

**లక్ష్యాలు**

✪ మహిళా సాధికారత.

✪ అన్ని రంగాల్లో మహిళా భాగస్వామ్యాన్ని పెంచడం.

✪ మహిళలకు ప్రత్యేక ఆర్థిక, సామాజిక విధానాలు రూపొందించడం.

✪ సమాన అవకాశాలు కల్పించడం.

✪ వివక్ష తగ్గింపునకు దృఢమైన న్యాయ వ్యవస్థను ఏర్పాటుచేయడం.

### విధానాలు - పద్ధతులు

1. విద్యావకాశాల పెంపు
2. అదనపు వనరుల కేటాయింపు
3. జాతీయ స్థాయిలో అవకాశాల కల్పన
4. మహిళా రిజర్వేషన్లు
5. మహిళా ఆధారిత విధానాలు
6. పురుషుల భాగస్వామ్యం ద్వారా సాధికారతను పెంచే చర్యలు తీసుకోవడం.
7. సూక్ష్మ, చిన్న రుణాలను ఇవ్వడం
8. పరిశోధన, సమాచారం, ప్రచురణ

### ఆర్థిక సాధికారతా మార్గాలు

1. పేదరిక నిర్మూలన
2. వ్యవసాయం, గ్రామీణాభివృద్ధి
3. అక్షరాస్యతా సదుపాయాలు
4. పారిశ్రామిక రంగంలో వృద్ధి
5. సూక్ష్మ, చిన్న రుణాలు
6. ఆరోగ్య, వైద్య రంగాల పెంపు

**లోక్‌సభలో మహిళా ప్రాతినిధ్యం**

| | సంఖ్య | శాతం |
|---|---|---|
| 1952 | 23 | 4.4% |
| 2009 | 59 | 10% |
| 2014 | 64 | 11.8% |

**మహిళా వివక్ష - రకాలు**

★ ఆర్థిక ★ సామాజిక ★ ఆరోగ్యం ★ విద్య

★ రాజకీయ ★ మత ★ లింగ ★ ఇతరాలు

భారత్‌లో స్త్రీ, పురుష నిష్పత్తి – 943

**అక్షరాస్యత** – 2011

భారతదేశంలో స్త్రీ అక్షరాస్యత – 65.46%

(పురుష – 82.14%)

తెలంగాణలో స్త్రీ అక్షరాస్యత – 57.99%

**రాజ్యాంగ ఏర్పాట్లు**

1. హక్కులు

ప్రకరణ ప్రాధాన్యం

14 – చట్టం ముందు అందరూ సమానులే

15 (1) – లింగ వివక్ష చూపకూడదు

15 (3) – మహిళలకు ప్రత్యేక సదుపాయాలు (మినహాయింపులు)

16 – ఉద్యోగాల్లో లింగ వివక్ష నిషిద్ధం

23 – వెట్టి చాకిరీ, దేవదాసీ వ్యవస్థలపై నిషేధం

2. ఆదేశిక సూత్రాలు

39 (a) – మహిళలకు సమాన అవకాశాలు

39 (d) – స్త్రీ, పురుషులకు సమాన వేతనాలు

42 – మాతాశిశు సంక్షేమం, ప్రసూతి సౌకర్యాలు

47 – ఆరోగ్యం, ఆహారం, జీవన స్థాయి పెంపు

3. ప్రాథమిక విధులు

51A(e) – మహిళల గౌరవ మర్యాదలకు భంగం కలిగించకూడదు.

4. రాజకీయ రక్షణలు

243 (D) – స్థానిక సంస్థలు, పంచాయతీల్లో మహిళలకు 1/3వ వంతు స్థానాలను రిజర్వు చేయడం.

243 (T) – నగర పాలనా సంస్థల్లో 1/3వ వంతు స్థానాలను మహిళలకు రిజర్వు చేయడం.

## ప్రభుత్వ చట్టాలు – చర్యలు

- సాంఘిక, స్త్రీ సంక్షేమ విభాగం ఏర్పాటు – 1985
- హెచ్ఆర్‌డీలో మహిళలు, పిల్లలకు ప్రత్యేక విభాగం – 1985
- దేశంలో మహిళలు, పిల్లలకు నోడల్ ఏజెన్సీగా మహిళా శిశు మంత్రిత్వ శాఖ ఏర్పాటు – 2006
- మహిళా సాధికారతా సంవత్సరం – 2001
- మహిళల జాతీయ దృక్పథ ప్రణాళిక – 1988 (National Perspective Plan for Women)
- దేశంలో మొదటి మహిళా కేంద్ర సాంఘిక, సంక్షేమ మండలి ఏర్పాటు – 1953
- జాతీయ మహిళా సాధికారతా జాతీయ విధానం – 2001, 2016
- బాలికలపై లైంగిక దాడుల నియంత్రణ చట్టం – 2012
- పని ప్రదేశాల్లో వేధింపుల నిరోధక చట్టం – 2013

## అంతర్జాతీయ సంబంధ అంశాలు - మహిళలు

- ఐరాస మహిళా వివక్ష రద్దు తీర్మానం – 1979
- అంతర్జాతీయ మహిళా దశాబ్దం – 1976 – 85
- అంతర్జాతీయ మహిళా సంవత్సరం – 1975
- మొదటి అంతర్జాతీయ మహిళా సమావేశం – 1975 (మెక్సికో)

## ప్రధాన మహిళా చట్టాలు

| మహిళా చట్టం | సంవత్సరం | ప్రాధాన్యం |
|---|---|---|
| సతీ సహగమనం నిషేధ చట్టం | 1829 | సతీ సహగమనం నిరోధించడం |
| వితంతు పునర్వివాహ చట్టం | 1856 | వితంతువులకు పునర్వివాహం చేయడం |
| బాల్య వివాహాల నిరోధక చట్టం | 1852 | బాల్య వివాహాలు నిరోధించడం |
| ప్రత్యేక వివాహాల చట్టం | 1954 | మహిళలకు విడాకులు తీసుకునే హక్కు |
| హిందూ వివాహ చట్టం | 1955 | పురుషుడికి/స్త్రీకి ఒకరి కంటే ఎక్కువ మంది భార్యలు/భర్తలు ఉంటే విడాకులు కోరే హక్కు |
| హిందూ వారసత్వ చట్టం | 1956 | స్త్రీలకు వారసత్వ హక్కు |
| హిందూ మైనర్ల సంరక్షకుల చట్టం | 1956 | బాల, బాలికలకు సంరక్షకులుగా తండ్రి, తల్లి ఉంటారు. |
| హిందూ దత్తత, పోషణ చట్టం | 1956 | భార్య అంగీకారంతో దత్తత తీసుకోవడం/ స్త్రీ పోషణ బాధ్యత భర్తదే |
| అశ్లీల వ్యాపార నిరోధక చట్టం | 1956 | స్త్రీలపై శృంగార ప్రకటనల నిషేధం |
| ప్రసూతి సౌకర్యాల చట్టం | 1961 | పీఎస్‌యూల్లో పనిచేసే స్త్రీలకు ప్రసూతి వేతన సెలవు |
| వరకట్న నిషేధ చట్టం | 1961 | ఏ రూపంలోనైనా (ఆస్తి/నగదు) కట్నం ఇవ్వడం/ తీసుకోవడం నేరం |
| గర్భ విచ్ఛిత్తి చట్టం | 1971 | ఆరోగ్య కారణాలతో గర్భం విచ్ఛిత్తి చేసుకోవచ్చు |
| కుటుంబ కోర్టు చట్టం | 1984 | వివాహ వివాదాలను పరిష్కరించడం |

| | | |
|---|---|---|
| సమాన వేతన చట్టం | 1971 | స్త్రీ, పురుషులకు సమాన వేతనాలు |
| మహిళల అశ్లీల ప్రదర్శనా నిషేధ చట్టం | 1986 | మహిళలపై అమర్యాదకర ప్రకటనలు నేరం |
| సతీ సహగమన నిరోధ చట్టం | 1987 | సతీ సహగమనాన్ని ప్రోత్సహించినవారికి ఖైదు/ మరణశిక్ష |
| మహిళా కమిషన్ చట్టం | 1991 | మహిళాభివృద్ధి |
| గృహహింస నిరోధక చట్టం | 2005 | కుటుంబ వేధింపుల నుంచి స్త్రీకి రక్షణ (2006, అక్టోబరు 26 నుంచి అమలు) |
| బాల్య వివాహాల నిషేధ చట్టం | 2006 | బాల్య వివాహాలు నిషేధం |
| లైంగిక నేరాల నిరోధక చట్టం | 2010 | పని ప్రదేశాల్లో స్త్రీకి లైంగిక వేధింపుల నుంచి రక్షణ |
| నిర్భయ చట్టం | 2013 | (క్రిమినల్ ప్రొసీజర్ సవరణ చట్టం) |
| ముస్లిం వివాహ రద్దు చట్టం | 1939 | మహిళలు తమ వివాహం రద్దు చేసుకోవచ్చు |
| ముస్లిం మహిళల హక్కుల రక్షణ | 1986 | ముస్లిం మహిళలు భరణం పొందవచ్చు (మెహర్) |
| లీగల్ సర్వీసెస్ అథారిటీ చట్టం | 1987 | మహిళలకు ఉచిత న్యాయ సహాయం |
| లింగ నిర్ధారణ పరీక్షల నిషేధ చట్టం | 1994 | లింగ నిర్ధారణ పరీక్షలు నిషేధం |
| పని ప్రదేశాల్లో వేధింపుల నిరోధక చట్టం | 2013 | 2013, ఏప్రిల్ 22 నుంచి అమలు. పనిచేసే ప్రదేశాల్లో ఫిర్యాదుల కమిటీ ఏర్పాటు |
| బాల, బాలికలపై లైంగిక దాడుల నియంత్రణ చట్టం | 2012 | బాలలపై లైంగిక వేధింపులు, నేరాల నుంచి కాపాడటానికి ఏర్పాటు చేసిన తొలి చట్టం బాల, బాలికలను రాత్రి సమయంలో పోలీస్‌స్టేషన్‌లో ఉంచకూడదు. |
| క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ | 1973 | మహిళా నేరస్తులకు రక్షణ |
| నేర న్యాయ సవరణ చట్టం (Criminal Law Amendment Act) | 2013 | మహిళలపై లైంగిక నేరాలకు సంబంధించింది. దీన్నే 'నిర్భయ చట్టం'గా పిలుస్తారు అత్యాచారం చేసినవారికి మరణశిక్ష యాసిడ్ దాడికి పాల్పడితే రూ. 10 లక్షల జరిమానా |

**రచయిత: దాసరి రాజేందర్**

www.eenadupratibha.net